ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# గిరిజన అభివృద్ధి
# ఆర్థిక పథకాల కరదీపిక

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్)

విజయవాడ

# గిరిజన అభివృద్ధి పథకాల కరదీపిక


| | | |
|---|---|---|
| మొదటి ముద్రణ | : | **2019** |
| ప్రతులు | : | **2000** |

ప్రచురణ :

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్)

విజయవాడ

# విషయసూచిక


| క్ర.సంఖ్య | పథకం పేరు | పేజీ నెంబరు |
|---|---|---|
| | ట్రైకార్ సంక్షిప్త సమాచారం | 5 |
| 01 | ఆర్థిక సహాయ పథకం (Economic Support Schemes) | 7 |
| 02 | గిరిజన ఉపప్రణాళిక కింద కేంద్రప్రత్యేక సహాయం (SCA to TSS) | 10 |
| 03 | గిరిజన జనావాసాల వ్యవసాయ పంపుసెట్ల విద్యుద్దీకరణ (Energisation) | 13 |
| 04 | పి.వి.టి.జి. గిరిజనతెగల అభివృద్ధికి పరిరక్షణ– అభివృద్ధి ప్రణాళిక (CCDP) | 17 |
| 05 | అధికరణం 275 (1) Article 275 (1) | 17 |
| 06 | యన్.యస్.టి.ఎఫ్.డి.సి. (NSTFDC) | 18 |
| 07 | ముద్ర ఋణం– ప్రధానమంత్రి ముద్రయోజన (PMMY) | 22 |
| 08 | స్టాండ్అప్–ఇండియాపథకం–మార్గదర్శకాలు (Stand-Up India Scheme) | 24 |
| 09 | భూమి కొనుగోలు పథకం (Land Purchase Scheme) | 26 |
| 10 | కాఫీ పంటల ప్రోత్సాహం ఐ.టి.డి.ఏ – పాడేరు, విశాఖపట్నం | 29 |
| 11 | గిరిజన యువతకు నైపుణ్యం (Skill Development Programmme) | 31 |
| 12 | భవిత కార్యక్రమము (Bhavitha programme) | 33 |
| 13 | YSR విద్యోన్నతిపథకం (YSR Vidyonnathi pathakam) | 35 |

# ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్)

## సంక్షిప్త సమాచారం

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ, హైదరాబాద్ కేంద్రంగా 1976లో ఆవిర్భవించింది. ఆంధ్రప్రదేశ పునర్విభజన తరువాత (ఆ.పు.చట్టం 2014) ఈ సంస్థను కూడా రెండుగా విభజించమైనది. తేది: 27.06.2016 నుండి ఈ సంస్థ ప్రధాన కార్యాలయం విజయవాడలో స్థాపించి గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతంది.

(ట్రైకార్) సంస్థ కార్యక్రమాలు రాష్ట్రమంతటా 13 జిల్లాలలో విస్తరించి యున్నది. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి వివిధ రాష్ట్రప్రణాళిక, కేంద్రప్రయోజిత పథకాలను అమలుచేస్తున్నది. గిరిజనులలో మరింత బలహీనంగా ఉన్న గిరిజన తెగలు (పివిటిజి) కోసం పరిరక్షణ మరియు అభివృద్ధి ప్రణాళిక పథకం (CCDP), గిరిజన ఉపప్రణాళిక క్రింద కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయంతో అభివృద్ధి పథకాలను (SCA to SSS) ఆర్థిక సహాయ పథకాలను (ESS), జాతీయ షెడ్యూల్ ట్రైబల్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NSTFDC) వారి సహాయంతో తక్కువ వడ్డీ, ఎక్కువ రాయితీలతో రుణాలు మరియు భారత రాజ్యాంగములో అధికరణ (ఆర్టికల్) 275 (1) క్రింద షెడ్యుల్డ్ తెగలు లేదా షెడ్యుల్డ్ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయంతో మేలైన సదుపాయాలు కల్పించడంలో, కీలకమైన అంతరాలను భర్తి చేయడానికి కావలసిన నిధులను విడుదల చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నది. గిరిజనులు సేకరించిన చిన్న తరహా ఆహార ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించి వారి జీవనోపాధులు మెరుగుపరచడానికి ఏర్పాటు చేసిన గిరిజన కార్పోరేషన్ కూడా

ఆర్థిక సహాయం అందించి, గిరిజనుల ఉత్పత్తులను సేకరించి అమ్మే వారికి పండించే వారికి సహాయ సహాకారాలను పరోక్షంగా అందిస్తున్నది. ప్రభుత్వం విధానం మేరకు ట్రైకార్ ఒక రుణప్రధాన సంస్థగా కాక, గిరిజన లబ్ధిదారులకు వివిధ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల పై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నది. ఇంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య శిక్షణా అభివృద్ధి సంస్థ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు (placements), యువత శిక్షణ కేంద్రాలద్వారా (YTC), ఔత్సహిక పారిశ్రామిక వేత్తల శిక్షణా కార్యాక్రమాలను ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) తో యువ శిక్షణా కేంద్రాలు ద్వారా మరియు "డిక్కీ" అనే సంస్థ ద్వారాను గిరిజన యువతకు వివిధ శిక్షణలు ఇవ్వబడుతున్నవి.

అదే విధముగా వివిధ పథకాలను అమలు ద్వారా లబ్ధిదారులు తమ ఆదాయాన్ని అదనంగా పెరుగుదల జరగాలని అన్ని విధాల కృషి చేస్తున్నది.

# 1. ఆర్థిక సహాయ పథకం

## (Economic Support Scheme)

## అ. పథకం లక్ష్యం

దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న గిరిజన కుటుంబాలకు (ప్రాధమిక అవసరాలైన తిండి, గుడ్డ మరియు గూడు కొనుగోలుకు తగిన ఆదాయం లేనివారు) ఆదాయ మార్గాలను పెంపొందించుకోవడానికి మరియు వారిని ఆదుకునేందుకు ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయబడుతుంది.

## ఆ. పథకం లబ్దిదారులు

- గిరిజనులు మరియు పి.వి.టి.జిలు/వివక్షకు గురైన ఇతరసభ్యులు (అనగా పి.వి.టి.జిలు అంటే కొండ, సవర, బొండ పోర్జ, పరంగి పోర్జ, కొండ పోర్జ, గదబ, బోడోగదబ, గూటోగదబ, దొంగరకొండ, కుట్యాలకొండ, కొండరెడ్డి, చెంచులు మొదలగువారు).
  G.O.Ms.No.31,TW(TW.GCC) Dept, Dated 01-06-2015.
- ఇతర వివక్ష గ్రూపు (అంటే 1. వికలాంగులు 2. యానాది 3. వితంతువులు/ఒంటరి స్త్రీలు 4. కట్టుబానిసలు (జిల్లా కలెక్టరుచే ధ్రువీకరించ బడినవారు) 5. హెచ్.ఐ.వి రోగులు 6. అక్రమ రవాణా బాధితులు (Human trafficking 7. ప్రకృతి వైపరీత్యాల బాధితులు 8. ఇంటి నుండి విడిచి వేయబడిన/భర్త వదిలిన మహిళలు మొదలగువారు). G.O.Ms.No.31,TW(TW.GCC) Dept, Dated 01-06-2015.

## ఇ. అర్హతలు

- గిరిజనులకు వయోపరిమితి 18 నుండి 50 సంవత్సరాలు

ఉండాలి (GO MS No-42Tribal Welfare (GCC) Department date 12-04-2016).

- వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలో రూ. 81,000/- మరియు పట్టణ ప్రాంతాలో రూ. 1,03,000/- ఉండాలి (GO MS No-67 Social Welfare (SCP.A2) Department date 12-05-2016).

## ఈ. పథకం క్రింద లబ్ధిదారులకు అందే సహాయం మరియు పివిటిజి సభ్యులకు లభించే రాయితీ వివరాలు

లబ్ధిదారులకు యూనిట్ విలువలో 60% గాని లేదా రూ. 100000/- గాని ఈ రెండింటిలో ఏది తక్కువైతే దానిని రాయితీగా అందించబడుతుంది మిగిలిన 40% బ్యాంకు ఋణం రూపంలో మంజూరు చేస్తుంది; అదే పి.వి.టి.జి/ఇతర వివక్ష గ్రూపులకు అయితే యూనిట్ విలువలో 90% నిరాయితీగా పొందవచ్చు మిగిలిన 10% మాత్రమే బ్యాంకు ఋణము మంజూరి చేయడం జరుగుతుంది.

## ఇ. దరఖాస్తు చేసుకునే విధానం

- ఇంటర్నెట్ సదుపాయం కలిగిన ప్రతి లబ్ధిదారుడు www. apobmms.gov.in ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు, లేదా మీకు దగ్గరలో ఉన్నమీ సేవ/ఇంటర్నెట్ సెంటరును సంప్రదించవలెను.

- కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం తెల్లరేషన్ కార్డు మరియు ఆధార్‌కార్డును /ఇంటర్నెట్ సెంటర్లో ఇచ్చినట్లయితే, వారు ఓ.బి.యం.యం.ఎస్ ద్వారా అంతర్జాలంలో సంబంధిత అధికారికి దరఖాస్తు చేసుకోవాలి.

## ఉ. లబ్ధిదారులను ఎంపిక చేసే విధానం

- ఓ.బి.యమ్.యమ్.ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హత (మెరిట్) జాబితాను తయారు చేస్తారు.
- G.O.Ms.No.102, SW (SCP) Dept, Dated : 04-09-2019 ప్రకారం మండల, మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్ స్థాయిలోని ఎంపిక కమిటీకి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి జాబితాను తయారు చేస్తారు.
- జిల్లా స్థాయిలో ప్రాజెక్ట్ ఆఫీసర్/జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి ఎంపిక కాబడిన దరఖాస్తులను అనుమతికోసం పంపుతారు.
- ప్రాజెక్ట్ ఆఫీసర్ /జిల్లా గిరిజన అధికారి అనుమతిస్తూ సబ్సిడీ మంజూరు కోసం కలెక్టర్ అనుమతితో రాష్ట్ర కార్యాలయానికి నివేదించబడుతుంది.
- అదేక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యాలయం రాయితీని మంజూరు చేసి లబ్దిదారుని ఖాతాలో జమచేయటం జరుగుతుంది.
- తదుపరి బ్యాంకువారు సంబంధిత యూనిట్లను గ్రౌండింగ్ చేయటానికి ఋణాన్ని మంజూరు చేసి యూనిట్లను పూర్తిస్థాయిలో అమలు అయ్యేటట్లు చేయటం జరుగుతుంది.

## ఊ. బ్యాంకు ఋణాన్ని తిరిగి చెల్లించు విధానం

- ఋణం మంజూరి తదుపరి నెలనుండి ప్రతినెల వాయిదాను లబ్ధిదారులు తిరిగి బ్యాంకుకు క్రమం తప్పకుండ చెల్లించ వలయును.
- ఒకసారి ఆర్థిక సహాయం పొందిన తరువాత తదుపరి 5-సంవత్సరాల వరకు ఎటువంటి ఋణ సదుపాయం కల్పించబడదు. G.O Ms.No.101 SW(SCP-1) Dept.Dated 31-12-2013.

# 2. గిరిజన ఉపప్రణాళిక కింద కేంద్ర ప్రత్యేక సహాయం (SCA to TSS)

## అ. ఈ పథకం లక్ష్యం

గిరిజన ఉపప్రణాళిక ద్వారా కేంద్ర ప్రభుత్వం అనుబంధ శాఖలచే అమలు అవుతున్న కార్యక్రమాలకు తోడ్పాటుగా ఈ నిధిని ఉపయోగించడం జరుగుతుంది.

ఈ పథకం ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుటకు ముఖ్యముగా వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు అమలు చేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.

i. కుటుంబ ఆదాయం పెరుగుట మరియు ఉద్యోగ/ఉపాధికల్పన.

ii. తద్వారా గిరిజనుల సామాజిక, ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడము.



బంగాళాదుంపలు సాగు

## ఆ. పథకం లబ్ధిదారులు-అర్హతలు

లబ్ధిదారులు : అన్ని రకాల గిరిజనతెగల కుటుంబాలు

అర్హతలు : ఈ పథకం అనుబంధ శాఖలుతో అమలు చేయబడుతుంది (Line Departments).

ఆయా శాఖలు వారు ఈ పథకాన్ని వారి పరిధిలో మార్గదర్శకాలకు అనుగుణంగా అమలుచేస్తారు. పేదరిక నిర్మూలనసంస్థ (SERP), ఐ.టి.డి.ఏ, డి.టి.డబ్ల్యూ.ఓ మరియు ఇతర సంబంధిత కార్యాలయాల్లో ఉన్న సర్వే సమాచారం ప్రకారం లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది.

## ఇ. దరఖాస్తు మరియు ఎంపిక విధానం

దరఖాస్తు చేయుపద్ధతి మరియు లబ్ధిదారుల ఎంపిక విధానం సంబంధిత శాఖలను సంప్రదించి వారి దరఖాస్తు నమూనా ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి.



వీడర్‌తో కలుపుతీత



ఆపిల్ తోటల సాగు

# 3. గిరిజన జనావాసాల, వ్యవసాయ పంపుసెట్ల విద్యుద్దీకరణ (Energisation)

## అ. ఈ పథకం లక్ష్యం

వ్యవసాయ భూమి ఉండి, సాగునీటి వసతిలేని ప్రతి లబ్ధిదారునికి వ్యవసాయపంపు సెట్లకు కరెంటు కనెక్షన్ అందించటం (RoFR 2006 చట్టం క్రింద సాగు భూమికూడా) మరియు సబ్‌మెర్సిబులు మోటారులు ఇప్పించటం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

## ఆ. లబ్ధిదారులు - అర్హతలు

- వ్యవసాయభూమి ఉండి, సాగునీటి వసతి మరియు కరెంట్ వసతి లేని ప్రతి గిరిజనరైతు ఈ పథకం క్రింద అర్హులు.

## ఇ. ధరఖాస్తు-ఎంపిక విధానం మరియు సంప్రదించవలసిన అధికారులు

ఈ పథకం క్రింద బోర్‌వెల్ మరియు కరెంటు కనెక్షన్ కావాలనుకునే ప్రతి లబ్ధిదారుడు ఆన్‌లైన్‌లో రిజిష్టర్ చేయవలెను. ఈ పథకం క్రింద బోరుకు కనెక్షన్ కావాలనుకునే లబ్ధిదారులు సమీపములో ఉన్న ఏ.పి. ట్రాన్స్కో / డిస్కమ్స్ (APTRANSCO/ DISCOMS) కార్యాలయం నందు దరఖాస్తు చేసినట్లయితే, సంబంధిత అధికారులు, ప్రాజెక్ట్ ఆఫీసర్/జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అందించే సబ్సిడీతో ఏ.పి. ట్రాన్స్కో/ డిస్కమ్స్ వారి ద్వారా బోర్లకు కరెంటు కనెక్షను ఇవ్వబడుతుంది. మిగిలిన వివరములు కొరకు సంబంధిత అధికారులు, ప్రాజెక్ట్ ఆఫీసర్/ జిల్లా గిరిజన సంక్షేమ అధికారులను సంప్రదించవలెను.

## ఈ. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ఏ సహాయం అందుతుంది (వివరములు)

- బోర్ వెల్, మోటార్ మరియు కరెంటు కనెక్షన్ : యూనిట్ విలువ రూ. 2,00,000/-.





# 4. పి.వి.టి.జి. గిరిజనతెగల అభివృద్ధికి పరిరక్షణాభివృద్ధి ప్రణాళిక (CCDP)

## అ. ఈ పథకం లక్ష్యం

కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు గిరిజన పి.వి.టి.జి తెగలు మరియు వారి ఆవాసాల సమగ్ర అభివృద్ధి మరియు పరిరరక్షణ కొరకు ఉద్దేశింపబడినవి (Habitation &Comprehensive Development).



కమ్యూనిటీ



సి.సి.రోడ్డు

## ఆ. లబ్ధిదారులు-అర్హతలు

ఏజెన్సీ ప్రాంతాలలో నివశించే పి.వి.టి.జి తెగలకు సంబంధించిన వ్యక్తులకు కుటుంబాలకు మరియు గ్రూపులకు ఈ పథకం క్రింద లబ్ధిచేకూర్చడం జరుగుతుంది.

## ఇ. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు అందే సహాయం

- మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లనిర్మాణం, కమ్యూనిటీ భవనాలు, వ్యవసాయ యంత్రాలు మరియు ఇతర పనిముట్లు మొదలగు వాటి కొరకు.
- జీవనోపాధి పథకాల కోసం స్వయం సహాయక బృందాల కార్పస్‌ఫండ్ అందించటం.
- ఆరోగ్య పథకాల నిమిత్తం అత్యవసర వైద్యనిధి.
- మంచినీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత కార్యక్రమాలు.
- ఆహారభద్రత కోసం సూక్ష్మ అభివృద్ధి పథకాలు.
- పౌష్టికాహార సహాయం/పోషణ.
- పోస్ట్‌మెట్రిక్ మరియు ప్రమోషన్ విద్యకోసం ప్రోత్సాహకాలు.

## ఈ. ధరఖాస్తు మరియు ఎంపిక విధానం

ధరఖాస్తు చేయు పద్ధతి మరియు లబ్ధిదారుల ఎంపిక విధానం సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఏ మరియు డి.టి.డబ్ల్యూ.ఓ వారికి దరఖాస్తు నమూనా ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి. ఇతర వివరాలకు ఏ.పి.ఓ/డి. టి.డబ్ల్యూ.ఓ గారిని సంప్రదించవలెను.

# 5. అధికరణం 275 (1)

## Article 275 (1)

### అ. ఈ పథకం లక్ష్యం

భారత రాజ్యాంగంలోని అధికరణం 275 (1) క్రింద షెడ్యల్డు తెగలు లేదా షెడ్యల్డు ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రణాళికకు సహాయక గ్రాంట్ విడుదల చేస్తుంది. ఈ నిధులకు మౌళిక సదుపాయాల కల్పనలో ఉండే కీలకమైన అంతరాలను అధిగమించుటతో పాటుగా ఇతర అభివృద్ధి పనులకు కూడా ఉపయోగించడం జరుగుతుంది.

### ఆ. పథకం లబ్ధిదారులు

షెడ్యల్డు తెగలు లేదా షెడ్యూల్డు ప్రాంతాలకు చెందిన వారు.

### ఇ. పథకం ద్వారా లబ్ధిదారులకు అందే సహాయం

ఈ పథకం క్రింద మౌళిక సదుపాయాల కల్పనలో ఉండే కీలకమైన అంతరాలను తొలగించడంతో పాటు, వ్యవసాయం, పండ్లతోటలు, పశు గ్రామీణాభివృద్ధి, చిన్నతరహా నీటిపారుదల, స్వయం ఉపాధి పథకాలు మొదలైన వాటికోసం షెడ్యూల్డు ప్రాంతాల లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించటం మరియు ఏకలవ్య పాఠశాలల నిర్మాణం వంటి పథకాలు కూడా చేపట్ట బడుతున్నాయి. ఈ అధికరణ ప్రకారం కేటాయించిన నిధులను ఆ ప్రాంతాల అవసరాన్ని బట్టి ఖర్చు చేయటం జరుగుతుంది.

### ఈ. ధరఖాస్తు మరియు ఎంపిక విధానం

ధరఖాస్తు చేయుపద్ధతి మరియు లబ్ధిదారుల ఎంపిక విధానం సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఏ. వారికి దరఖాస్తు నమూనా ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి. ఇతర వివరాలకు ఐ.టి.డి.ఏ. పి.ఓ. గారిని సంప్రదించవలెను.

# 6. జాతీయ షెడ్యూల్డ్‌తెగల ఆర్థిక అభివృద్ధి సంస్థ (NSTFDC)

## అ. ఈ పథకం లక్ష్యం మరియు ఉద్దేశ్యం

NSTFDC ద్వారా గిరిజనులకు చేపట్టే ఆర్థిక పథకాలకు తక్కువ వడ్డీతో, నేరుగా త్వరితగతిన స్వయంఉపాధి పథకాలను సమకూర్చాలనే ఉద్దేశ్యంతో, నాలుగు ప్రధాన రంగాలైన వ్యవసాయం, చిన్నతరహా వ్యాపారం మరియు రవాణా రంగాలలో ఆదాయ మార్గాలకు ఆర్థిక సహాయం చేయడం ప్రధానమైన లక్ష్యంగా NSTFDC వారు రాష్ట్ర ప్రభుత్వానికి ఋణం మంజూరు చేస్తారు.






- షెడ్యూల్డ్ తెగలలోని పేదవారికి, నిరుద్యోగ్య యువతకు తక్కువ వడ్డీకి ఋణ సదుపాయం అందుబాటులో కల్పించి స్వయం ఉపాధి కార్యక్రమాలను నిర్వహించుకొనే విధంగా చూడటం.
- యువతలో వ్యాపార శక్తి సామర్థ్యాలను గుర్తించి, వారిని విజయ వంతమైన వ్యాపారవేత్తలుగా సమాజంలో గుర్తింపుతో పాటు గౌరవంగా జీవించే విధంగా నమ్మకాన్ని పెంచడం.

## ఆ. లబ్ధిదారులు–అర్హతలు

- వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 81,000/–లు, పట్టణాలలో రూ. 1,04,000 /– లోపు వున్న వారు అర్హులు (G O MS No 72, Tribal Welfare (TW.GCC) Department Dt.6.6.2016)
- 18 నుండి 45 సం॥ల లోపు వయస్సు వుండాలి.
- ఇతర పథకాల క్రింద ఋణబాకీ వున్నవారు అర్హులు కారు.
- 10వ తరగతి పూర్తి చేసినవారు లేదా తప్పినవారు అర్హులు.
- 2 నుండి 5% వరకు యూనిట్ విలువలో లబ్ధిదారుల వాటా ఉండవలెను.
- 10వ తరగతి పాస్అయి, పథకానికి సంబంధించి సాంకేతిక అర్హతలు కలిగివున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఉదా ॥ రవాణా సెక్టార్ కింద పూర్తిస్థాయి డ్రైవింగ్ లైసెన్స్ కలిగినవారు.

## ఇ. పథకం ద్వారా లబ్ధిదారులకు అందే సహాయం

- NSTFDC ద్వారా యస్.టి.లకు చేపట్టే ఆర్థిక పథకాలు తక్కువ

శాతం వడ్డీతో నేరుగా త్వరితగతిన స్వయం పథకాలను సమకూర్చడం జరుగుతుంది.

- గిరిజన యువతకు అత్యధిక విలువ కలిగిన ఆర్థికాభివృద్ధి పథకాలు చేపట్టగలిగే అవకాశం.
- రూ. 1.00 లక్ష సబ్సిడీగా ఇవ్వబడుతుంది మిగిలిన యూనిట్ విలువ NSTFDC ఋణంగా పరిగణించబడుతుంది. అది తిరిగి నిర్ణయించిన వాయిదాల పద్ధతిలో చెల్లించవలసి వుంటుంది.
- నాలుగు ప్రధాన రంగాలైన వ్యవసాయం, చిన్నతరహా వ్యాపారం మరియు రవాణా రంగం క్రింద ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుంది.

## ఈ. దరఖాస్తు చేసుకొనే విధానం

- ఇంటర్నెట్ సెంటర్లో ముందుగా www.apobmms.gov.in లో లాగిను అవ్వాలి.
- తరువాత ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఎంపిక చేసుకోవాలి. తరువాత "ST Corporation" అనే ఆప్షనును ఎంపిక చేసుకోవాలి.
- తదుపరి ఆధార్/రేషన్ కార్డు నెంబర్ నమోదు చేసి తదుపరి వివరాల కోసం "GO" అను బటనును క్లిక్ చేయాలి.
- లబ్ధిదారుని పేరు ఎంపిక చేసుకున్న తరువాత "GO" అను బటన్ క్లిక్ చేయాలి.
- చివరిగా లబ్ధిదారుని ధరఖాస్తు చూపిస్తుంది, దానిలో లబ్ధిదారుని కేటగిరిని ఎంపిక చేసుకోవాలి.
- తదుపరి ఎటువంటి ఆర్థిక సహాయం కావాలో దానిని ఎంపిక చేసుకోవాలి.

- తదుపరి NSTFDC క్రింద పథకాన్ని ఎంపిక చెయ్యాలి.
- దాని తరువాత లబ్ధిదారుని ఫోటోని అప్‌లోడ్ చేయాలి.
- తదుపరి ప్రివ్యూని చూసుకొని దరఖాస్తు సబ్‌మిట్ చేయాలి.

## ఉ. లబ్ధిదారుని ఎంపిక చేసుకొనే విధానం

- జిల్లా స్థాయి కమిటీల ద్వారా దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది.
- మొదట అర్హుల జాబితా తయారీ మరియు కమిటీ వారిచే ఇంటర్వ్యూలు నిర్వాహించి తుదిజాబితా తయారు చేస్తారు.
- జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన తరువాత ట్రైకార్ వారిచే యూనిట్స్‌ను అమలు చేయడం జరుగుతుంది.

# 7. ముద్రఋణం-ప్రధానమంత్రి ముద్రయోజన

## (PMMY)

### అ. ఈ పథకం లక్ష్యం మరియు ఉద్దేశ్యం

భారత ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్, చిన్న వ్యాపార సంస్థల యొక్క ఫైనాన్సింగ్ అవసరాలను తీర్చటానికి ఈ స్కీం ద్వారా రుణాలు మంజూరు చేయడమే ఈ పథకము ప్రధాన ఉద్దేశ్యం. జనాభాలో వ్యవసాయేతర రంగాలు, ఉత్పాదిత, సేవ మరియు చిరు వ్యాపారులకు ఆర్థికంగా చేయూతనిస్తూ ఆర్థిక సహాయం అందించడం.

### ఆ. ఈ ఋణం 3 విధములుగా అందించడం జరుగుతుంది.

- శిశు ఋణం – INR 50,000 రూపాయల వరకు ఆర్థిక సహాయం.
- కిషోర్ ఋణం– INR 50,000 నుండి INR 500,000 మధ్య మొత్తంలో ఆర్థిక సహాయం.
- తరుణ్ ఋణం– 500,000 నుండి INR 10,00,000 మధ్య మొత్తంలో ఆర్థిక సహాయం అందించటం జరుగుతుంది.

### ఇ. ఋణాన్ని మంజూరుచేసే బ్యాంకులు

బ్యాంకులు ముద్రా ఋణాన్ని అందించడానికి ఖచ్చితమైన అర్హత ప్రమాణాలు అనుసరిస్తున్నాయి. ఈ ఋణాన్ని క్రింద తెలుపబడిన బ్యాంకుల ద్వారా అందించడం జరుగుతుంది.

- స్టేట్ ఆపరేటివ్ బ్యాంకులు
- మైక్రోఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్
- నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీస్
- రీజనల్ గ్రామీణ బ్యాంకులు మెదలగునవి ఋణాన్ని మంజూరు చేస్తాయి.

## ఈ. ముద్రా ఋణము తీసుకొనే విధానం

ఒక ముద్రా ఋణాన్ని తీసుకోవటానికి,

- ధరఖాస్తుదారుడు (అనగా ఋణగ్రహీత) మొదట తన ఋణాన్ని అందించే తన సమీప బ్యాంకును గుర్తించి, వ్యాపార ప్రణాళికతో వ్యక్తిగతంగా సందర్శించాలి.
- ఋణ ధరఖాస్తుతో పాటు సమగ్ర వ్యాపార ప్రణాళిక, గుర్తింపుకార్డు, చిరునామా మరియు పాసుపోర్టు ఫొటోలు సమర్పించవలసి ఉంటుంది.
- ధరఖాస్తుదారుడు అన్ని పత్రాలు సమర్పించిన తరువాత, బ్యాంకు వారు, వ్యాపార ప్రణాళికను మరియు అవసరాన్ని సమీక్షచేస్తారు. ఆమోదం పొందినట్లయితే, ఋణాన్ని మంజూరు చేస్తారు.

## ఉ. ముద్రఋణాలు తీసుకోవడానికి అర్హులు

పి.ఎం.ఎం.వై క్రింద ముద్రాఋణాన్ని పొందేందుకు కొన్ని అర్హత ప్రమాణాలు -నియమాలు ఉన్నాయి :

- దరఖాస్తుదారుడు 18 ఏళ్ళకు పైబడిన భారతీయ పౌరుడిగా ఉండాలి.
- మరియు చూపించడానికి ఒక వ్యాపార పథకాన్ని కలిగి ఉండాలి.
- వ్యాపార పథకం నిర్మాణం, పెట్టుబడుల ఉత్పత్తి యొక్క స్వభావం, మార్కెటింగ్ మరియు భవిష్యత్ ఫలితాలు, పరిశ్రమల స్వభావం వ్యవసాయేతర ఆదాయంతో సంబంధం కలిగి ఉండాలి.
- వడ్డీ రేట్లు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (RBI) మార్గదర్శకాలు ప్రకారం ఉంటాయి.

# 8. స్టాండ్అప్–ఇండియాపథకం–మార్గదర్శకాలు

## (Stand-Up India Scheme)

### అ. పథకం లక్ష్యం

SC/ST మరియు / లేదా మహిళా పారిశ్రామిక వేత్తలకు ఫైనాన్సింగ్‌కు స్టాండ్ అప్ ఇండియా పథకం (స్కీమ్) ఆవిర్భవించింది. ఈ పథకం క్రింద బ్యాంకు రుణం కనీసం 10 లక్షల నుంచి 1 కోటి వరకు అందిస్తారు, ప్రతి బ్యాంకు శాఖకు కనీసం ఒక షెడ్యూల్డు కులము (ఎస్సీ) లేదా షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ) ఒక మహిళా రుణగ్రహీతకు లోను మంజూరికి మార్గదర్శకాలు ప్రభుత్వం నుండి ఇవ్వబడ్డాయి. ఉత్పాదకత, సేవలు లేదా వర్తక రంగంలో ఈ రుణాలను అందించనున్నారు.

### ఆ. అర్హులు

- 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలిగిన ఎస్సీ/ఎస్టీ మరియు లేదా మహిళా వ్యవస్థాపకులు, (ఎంట్రపెన్యూర్స్)
- ఋణగ్రహీత ఏ బ్యాంకుకు/ఆర్థిక సంస్థకు ఎగవేతదారునిగా (డిఫాల్టర్) ఉండకూడదు.

### ఇ. ఋణం యొక్క స్వభావం

- సమిాకృత ఋణం 10 లక్షల మొదలుకొని  100 లక్షల (ఒక కోటి) వరకు ఇవ్వబడును  (టెర్మ్ లోను మరియు వర్కింగ్ కాపిటల్ కలుపుకొని).

### ఈ. ఋణం యొక్క ప్రయోజనం

వస్తు తయారీ కేంద్రాలు ఏర్పాటు (మానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ) వర్తకం/ వ్యాపారం లేదా సేవలరంగంలో ఒక కొత్త వ్యాపారాన్ని ఏర్పాటు చేసేందుకు

ఎస్సీ/ఎస్టీ/మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించుట ద్వారా వారి జీవనోపాధులను పెంచడం.

## ఉ. ఋణ పరిమాణం

టెర్మ్ లోను మరియు వర్కింగ్ కాపిటల్ కలిపి ప్రాజెక్టు వ్యయం 75% వరకు ఇవ్వబడుతుంది.

## ఊ. వడ్డీరేటు

మిగిలిన స్కీంల కన్నా తక్కువ వడ్డీరేటుకు లోను ఇవ్వబడుతుంది.

## ఎ. సెక్యూరిటీ

ప్రాథమిక భద్రతతో పాటు, బ్యాంకులు నిర్ణయించిన విధంగా, ఋణ భద్రత లేదా స్టాండ్-అప్ ఇండియా రుణాల కోసం క్రెడిట్ హామీ ఫండ్ స్కీమ్ (CGFSIL) యొక్క హామీని పొందవచ్చు.

## ఏ. తిరిగి చెల్లించే కాలపరిమితి

7 సంవత్సరాలలో ఋణం తిరిగి చెల్లించాలి.

## ఐ. మార్జిన్ మనీ

ఈ పథకం క్రింద 25 శాతం మార్జిన్ మనీ కల్పించబడింది, ఇది అర్హత గల కేంద్ర / రాష్ట్ర పథకాలతో కలిపి అందించబడుతుంది. అనుమతించ దగిన సబ్సిడీలను పొందడానికి లేదా మార్జిన్ మనీ అవసరాలకోసం, అన్ని సందర్భాల్లో, అటువంటి పథకాలు అమలు చేయబడినప్పుడు, ఋణగ్రహీత ప్రాజెక్టు వ్యయంలో కనీసం 10% భరించవలెను. ఈ పథకం భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుండి ఆయా షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల శాఖలతో అనుసంధానం ఉంటుంది. పూర్తి వివరములు కొరకు చివరి పేజీలో (G.O.Ms.No.187,Dated:20.12.2016 పొందుపర్చడమైనది.

# 9. భూమి కొనుగోలు పథకం

## (Land Purchase Scheme)

మన గ్రామీణ ఆర్థికవ్యవస్థలో భూమి కలిగి ఉండడం అనేది ప్రతి వ్యక్తికి ఎంతో సాంఘిక గౌరవం మరియు ఒక ఆదాయం పొందే ఒక వనరుగా భావిస్తారు. దీనిద్వారా సామాజిక భద్రత, పరపతి, ఆత్మవిశ్వాసం, జీవనోపాధి పెరుగుతుంది. కనుకనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిని గుర్తించి భూమిలేని నిరుపేద షెడ్యూల్డు తెగల గ్రామీణ వ్యసాయ మహిళా కూలీలకు "భూమి కొనుగోలు పథకం" ను గిరిజన సంక్షేమశాఖ ద్వారా జాతీయ షెడూల్డు తెగల ఆర్థిక సహకారసంస్థ (NSTFDC) వారి ఆర్థిక సహకారంతో ట్రైకార్ సంస్థ ద్వారా అమలు చేయడం జరుగుతుంది.

### అ. పథకం లక్ష్యం

భూమి లేని నిరుపేద షెడ్యూల్డు తెగల గ్రామీణ వ్యసాయ మహిళా కూలీలకు వ్యసాయ భూమిని కల్పించి, వారి కుటుంబ ఆదాయం పెంపొందించి, సామాజికంగా అభివృద్ధి చెందుట మరియు భూమిపై అధికారం కలిగి ఉండుట అనేది ప్రధాన లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించారు.

### ఆ. పథకం వివరములు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేద షెడ్యూల్డు తెగల (ST) లో గ్రామీణ వ్యసాయ మహిళా కూలీలకు ఉద్దేశించి "భూమి కొనుగోలు పథకం" యూనిట్ విలువ రూపాయలు 1.00 లక్ష నుండి 15.00 లక్షలు వరకు సవరించడమైనది.

i. రూపాయలు 9 లక్షలు వరకు 3 ఎకరాలు బీడు భూమి కొనుగోలు చేయుట (Dry Land).

ii. 12 లక్షల రూపాయల వరకు 2 ఎకరాలు పంట తడి భూమి (ఒక పంట పండేపల్లపు భూమి) కొనుగోలు చేయుట. (Wet Land)

iii. 15 లక్షల రూపాయల వరకు 1 ఎకరం రెండు పంటలు పండే భూమిని కొనుగోలు చేయుట (Wet Land).

## ఇ. నిధుల వివరాలు

| | |
|---|---|
| యూనిట్ విలువ | రూపాయలు 15,00,000/- లేదా అసలు ఖరీదు (ఏది తక్కువైతే అది) |
| రాయితీ (సబ్సిడీ) | 75% యూనిట్ విలువ |
| ఋణం | 25% ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి (NSTFDC) 6% వడ్డీతో |

## ఈ. అర్హతలు

1. గ్రామీణ గిరిజన తెగల భూమిలేని వ్యసాయ మహిళా కూలీలు అర్హులు (మహిళలు మాత్రమే).

2. లబ్ధిదారుల ఎంపిక క్రమంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ మహిళా కూలీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి మరియు 3 ఎకరాలు బీడుభూమి కన్నా, చిన్నచిన్న బీడుభూమి కలిగినవారు మరియు 2 ఎకరాల కన్నా తక్కువగా ఉన్న పంట తడిభూమి (పల్లపుభూమి) కలిగినవారు మరియు 1 ఎకరము 2 పంటలు పండే భూమి కలిగినవారు కూడా భూమి లభ్యతను బట్టి పరిగనలోనికి తీసుకొనబడును.

3. దరఖాస్తు చేయు లబ్ధిదారులు గతంలో అసైన్డ్‌భూమిచట్టం/ల్యాండ్ సిలింగ్ యాక్ట్ / కౌలుచట్టం / ఇనాం నిషేధించబడిన చట్టం మరియు భూమి కొనుగోలు పథకాలు ద్వారా ప్రభుత్వం నుండి భూమి పొందని లేదా కేటాయించబడని వారు అర్హులు.

4. భూమి కొనుగోలుకు గుర్తించబడిన భూమి తక్కువగా ఉండి లబ్ధిదారులు. ఎక్కువగా ఉన్నప్పుడు వారిలో నిరుపేదలు (POP)కు ప్రాధాన్యతా క్రమంలో అర్హులు.

5. దరఖాస్తు చేయు లబ్ధిదారుల వయసు 18 సం॥లు నిండిన వారు అర్హులు.

6. యూనిట్ ఖరీదు విలువకన్నా ఎక్కువ ఖరీదు విలువ భూమి కొనుగోలుకు ఏదయినా ప్రతిపాదన అందిన యెడల మేనేజింగ్ డైరక్టర్, ట్రైకార్, గిరిజన సంక్షేమశాఖ, అనుమతి కొరకు ప్రతిపాదనలు సమర్పించాలి.

7. దరఖాస్తు చేయు లబ్ధిదారులు ఆధార్ మరియు రేషన్ కార్డు కలిగిన వారు అర్హులు.

8. కౌలు రైతులు మరియు భూస్వాముల యొక్క భూములను కౌలుకు చేస్తున్న రైతులు కూడా అర్హులు.

# 10. కాఫీ పంటల ప్రోత్సాహం
## ఐ.టి.డి.ఏ - పాడేరు, విశాఖపట్నం

గిరిజన ప్రాంతాలలోకాఫీ పంట అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 10 సంవత్సరం కాలములో (2015–16 నుండి 2025–26) లక్ష ఎకరాలలో కాఫీ తోటల అభివృద్ధికి రూ. 526.16 కోట్లతో, TRICOR, NREGS మరియు కాఫీ బోర్డు సహకారంతో ఈ పథకం అమలు చేయడం జరగుతుంది. ఈ పథకంలో భాగంగా లక్ష ఎకరాలలో కొత్త కాఫీ తోటలు విస్తరించడంతో పాటు వాటికి కావలసిన 60 వేల ఎకరాలలో నీడచెట్లు పెంపకం చేపట్టడం జరగుతుంది మరియు 45 వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాతకాఫీ తోటల పునరుద్ధరణతో పాటు 10 వేల ఎకరాలలో సేంద్రియ కాఫీ సాగును ప్రోత్సాహించడం జరుగుతుంది. మంచి ధర, నాణ్యమైన కాఫీ గింజల ఉత్పత్తి కొరకు విలువ హెచ్చింపు చర్యలలో భాగంగా 11,500 బేబీ పల్పర్లను రైతులకి అందజేయడం జరుగుతుంది. ఈ పథకంలో ముఖ్యంగా ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న కాఫీ గింజలను మంచి గిట్టుబాటు ధర కల్పించే ఉద్దేశ్యంతో గిరిజన సహకార సంస్థ ద్వారా మెరుగైన మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరగుతుంది. కాఫీ తోటలు పెంచాలనుకునే రైతులు క్షేత్రస్థాయి కాఫీ సిబ్బందిని సంప్రదించడం ద్వారా ఈ పథకంలో భాగస్తులు అవుతారు.





# 11. గిరిజన యువతకు నైపుణ్యం మరియు శిక్షణలు

## (Development Programmes)

ఈ కార్యక్రమం క్రింద గిరిజన యువతకు వివిధ రకాల ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకై నైపుణ్యాల అభివృద్ధి కోసం "గిరిజన నైపుణ్య ఉప మిషన్" (గిరిజన స్కిల్స్ సబ్-మిషన్) ఏర్పాటు చేయడమైనది దీని ద్వారా గిరిజన యువతలో నైపుణ్యాలను పెంచుటకు నైపుణ్యాభివృద్ధి (Skill Development) శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారు. వీటి కోసం 24 యూత్ ట్రైనింగ్ సెంటర్స్ నిర్మించడమైనది.



యూత్‌ట్రైనింగ్ సెంటర్స్ (YTC) కేంద్రం

## అ. లబ్ధిదారులు & అర్హతలు

- గిరిజన యువకులు.
- ఆదాయ, కులధృవీకరణ పత్రంకల్గి ఉండాలి.
- కనీసం వ్రాయటం, చదవటం వచ్చి ఉండాలి.

## ఆ. యువత నైపుణ్యాభివృద్ధికై ప్రభుత్వం వారు చేపడుతున్న చర్యలు

- గిరిజన యువతీ, యువకుల నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఏర్పాటు చేయడం.
- 24-యువజన శిక్షణ కేంద్రాల (వై.టి.సి.) ద్వారా శిక్షణ ఇవ్వబడుతుంది.
- దీనికి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (AP Skill Development Corporation) తో ఒప్పందం కుదుర్చుకొని ముందడుగు వేయడం జరుగుతుంది.
- ప్రతిష్టాత్మక సంస్థల ద్వారా శిక్షణ కాలపరిమితి 60 రోజుల నుండి 90 రోజుల వరకు వివిధ ట్రేడ్స్‌లో శిక్షణలు ఇవ్వటం జరుగుతుంది.
- ప్రతి సంవత్సరం లక్షమంది గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి క్రింద శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక వేయడమైనది.
- నిరుద్యోగలైన యువతీ/యువకులు దగ్గరలో గల వై.టి.సి. కార్యాలయాలను సంప్రదించి పేరు నమోదు చేసుకోవలయును. వ్యక్తి అభిరుచికి, నైపుణ్యానికి సంబంధించిన ట్రేడ్‌లో శిక్షణ పొందే అవకాశం కూడా కలదు.
- శిక్షణలు, వాటి అర్హతలు మరియు కాలవ్యవధి గురించి మరిన్ని విషయాలు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి/ ప్రాజెక్ట్ ఆఫీసర్, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ వారిని లేదా దగ్గరలో ఉన్న శిక్షణా కేంద్రాన్ని సంప్రదించగలరు.

**http://apssdc.in/trible_people/index.html**

# 12. భవిత కార్యక్రమము

## (Bhavitha programme)

### అ. పథకం లబ్ధిదారులు-అర్హతలు

- 10 తరగతి, ఇంటర్ డిగ్రీ పూర్తి చేసుకున్న గిరిజన యువతకు ఉద్యోగ కల్పనలో మార్గదర్శకంగా వుంటూ వారిలో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కార్యక్రమాలను ఏర్పాటుచేయటం.

### భవిత కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం

- గిరిజన సంక్షేమశాఖ మరియు నెపుణ్యాల అభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి కల్పించుటకు గిరిజన యువతకు ఉద్యోగ సాధనలో సహాయ పడుటకు వివిధరంగాలలో నైపుణ్యం పెంపొందించి తద్వారా గిరిజన యువతకు ఉపాధి కల్పించుటయే ఈ కార్యక్రమ లక్ష్యం. వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ మరియు అవగాహన కల్పించుటకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.



- ఈ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ గిరిజన యువతకు పోటీ పరీక్షలకు తర్ఫీదు ఇవ్వడం మరియు ఉపకార వేతనాలు మరియు ఫీజురియంబర్స్‌మెంట్‌తో కూడిన గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అనగా బి.ఇ.డి, ఇంజనీరింగ్, బి.యస్.సి.(నర్సింగ్),ఎంఎస్.సి. కంప్యూటరు కోర్సులు మరియు సాంకేతిక శిక్షణ కూడా ఇప్పించటం జరుగుతుంది.
- ఈ కార్యక్రమానికి సంబంధించిన మొత్తము ఖర్చులను గిరిజన సంక్షేమ శాఖ భరిస్తున్నది.



- ఉద్యోగాలు మరియు ఉన్నత చదువులకు సంబంధించిన సూచనలు, సలహాల కోసం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి/ ప్రాజెక్ట్ ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధిసంస్థ వారిని సంప్రదిచవలయును.

# 13. వై.ఎస్.ఆర్. విద్యోన్నతి పథకం
## (YSR Vidyonnathi Scheme)

### అ. ఈ పథకం లక్ష్యం మరియు ఉద్దేశ్యం

గిరిజన విద్యార్థులకు పరిపాలన రంగంలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు అధిరోహించడానికి సివిల్ సర్వీస్ కోచింగ్ కోసం ప్రభుత్వం ఉత్తర్వుల సంఖ్య 10, గిరిజన సంక్షేమం (విద్య) తేదీ:03.02.2015 ప్రకారం ప్రత్యేక శిక్షణ దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన 5 సంస్థలలో ఇప్పిస్తున్నారు.




### ఆ. లబ్ధిదారులు-అర్హతలు

డిగ్రీపాస్ అయిన గిరిజన విద్యార్థులు గిరిజన సంక్షేమ శాఖ వారు నిర్వహించిన పరీక్షలో ప్రతిభ చూపించిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది

- లబ్ధిదారులు ప్రత్యేక పరీక్షద్వారా ఎంపిక చేయబడుతుంది.
- డిగ్రీ పూర్తిచేసి ఉండాలి.

- కుటుంబం వార్షిక ఆదాయం 6 లక్షల రూపాయలకు మించి ఉండరాదు.
- వయోపరిమితి 21 నుంచి 37 వరకు వయస్సుమించి ఉండకూడదు. వికలాంగులకు అయితే 42 సంవత్సరాల వరకు ఉండవచ్చు.
- కుల మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండవలెను.
- దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే పంపించవలెను.

**http://www.jnanabhumi.ap.gov.in**